విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 06, ఫిబ్రవరి 2022

అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో రాజకీయం రోజు రోజుకు వేడి పుట్టిస్తున్నది. అటు టీడీపీ మాజీ మంత్రి అఖిలప్రియ ఎమ్మెల్యే శిల్పారవిపై చేస్తున్న సవాలతో రాజకీయం అట్టుడికిపోతున్నది. రాష్ట్రంలో నంద్యాల నియోజకవర్గంలో రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అఖిలప్రియ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డిపై చేసిన అనుచిత వాఖ్యలపై ఆదివారం స్థానిక కార్యాలయంలో ధీటుగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మద్దూరి అఖిలప్రియ మీడియా సమావేశంలో రంకెలేస్తూ అరుస్తూ, అనవసరంగా ఆవేశానికి లోనవుతూ పట్టరానంతగా కోపంతో విచక్షణ లేకుండా అనుచిత వాఖ్యలు చేయడం జరిగిందన్నారు. తనపై అనవసరంగా బురదజల్లడం, నీ అంతుచూస్తా, నిన్ను కడిగేస్తా, సాక్షాధారాలతో నిరూపిస్తా.. నీవు ఎంత దోచుకున్నావో బయటపెడతా అంటూ అసత్యపు ఆరోపణలు చేయడం సబబుకాదన్నారు. అఖిల ప్రియ తన డైరెక్షన్లో తీసిన ఎపిసోడ్ పార్ట్-1 అట్టర్ ఫ్లాప్ అయిందని హాస్యాస్పదంగా మారిందన్నారు. రాజీకయంలోకి రాకముందే తన తండ్రి మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి రైతునగరంలో భూములను కొన్నారని, నాడు కొనుగోలు చేసిన భూములకు రెక్కలు వచ్చాయన్నారు. చాబోలులో కమర్షియల్ జోన్ చేస్తున్నారని తనపై ఆ గ్రామ రైతులను పురమాయించడం సరికాదన్నారు. కుడా వారు ప్రతిపాదించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ మాత్రమేనని రైతులకు తెలియజేశానని, ఈ ప్రాతంలో కమర్షియల్ జోన్కు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. తన తండ్రి శిల్పామోహన్రెడ్డి 2002లో కొన్న భూములకు సంభంధించిన ప్రాంతంలో నేడు బైపాస్ రోడ్డు నిర్మిస్తే అది ఇన్సైడెడ్ ట్రేడింగ్ అనడం ఎంతవరకు సరియైనదో చెప్పాలని ప్రశ్నించారు. దీన్ని రియల్ ఎస్టేట్ విజన్ ఎలా అంటారో చెప్పాలని కోరారు. ఆళ్లగడ్డలో అఖిలప్రియకు దేవుడిచ్చిన మామ అయిన ఏవీ, భూమా నాగిరెడ్డిలు 200 ఎకరాలు కొనుగోలు చేశారని, నేడు ఆభూములు అధిక ధరలు పలుకుతున్నాయంటే దీన్ని ఏమంటారో చెప్పాలని అఖిలప్రియకు బదులిచ్చారు. నంద్యాలవాసుల కల నెరవేర్చేందుకు మెడికల్ కళాశాల, హాస్పెటల్ నిర్మాణానికి కేటాయించిన భూములపై కోర్టుకు వెళ్లడం, వాటిని కోర్టు కొట్టివేయడం జరిగిందన్నారు. వ్యవసాయ పరిశోధనలకు తంగెడంచ గ్రామంలో భూములను కేటాయించడం జరిగిందని, రైతులకు ఎక్కడా న్యాయం చేయలేదన్నారు. దీనిపై దుష్ప్రచారం చేయడం అఖిల ప్రియకు తగదన్నారు. కందుకూరు వద్ద ఏవీ, భూమా నాగిరెడ్డిలు క్రషర్ ఏర్పాటుకు ఎస్సీల వద్ద లీజుకు తీసుకున్న భూములను లాక్కున్న సంగతిని వివరించారు. విజయ డెయిరీ నాడు ఎలాంటి పరిస్థితిలో ఉందో నేడు ఎలాంటి స్థితిలో ఉందో వివరించారు. జగత్ డెయిరీ స్థలం ఎవరిదని, డెయిరీ కోసం తీసుకున్న అప్పులను చెల్లించి ఆపై ఎదుటివారిపై ఆరోపణలు చేయాలని హితవుపలికారు. జగత్ విఖ్యాతరెడ్డి తన సొంత అక్క అఖిల ప్రియపై కేసులు ఎందుకు పెట్టాడో చెప్పాలని ప్రశ్నించారు. నంద్యాల ప్రజలు ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటారని గొడవలకు, దౌర్జన్యాలకు పాల్పడే వారికి తగినశాస్తి చెబుతారని తెలుసుకోవాలన్నారు. శిల్పా కుటుంబానికి ఒక ఇమేజ్, విలువ ఉందని, పరువు మీద బ్రతికే వారమన్నారు. 2024 ఎన్నికల్లో జరిగే ప్రజాక్షేత్రంలో పోటీకి సిద్ధంగా ఉన్నానని, అక్కడ ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందామని తెలిపారు. ఎమ్మెల్సీ ఇసాక్బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

లోకదాలత్ పై అవగాహన కల్పించండి

విశాలాంధ్రబీ - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని గ్రామాలలో చిన్న చిన్న విషయాలలో చోటు చేసుకున్న ఘర్షణలతో నమోదైన కేసుల పట్ల ఇరు వర్గాలకు అవగాహన కల్పించి, లోకదాలతులో రాజీ అయ్యేలా చూడాలని సీఐ ప్రియతమ్ రెడ్డి ఆదివారం స్టేషన్ సిబ్బందితో పాటు గ్రామీణ మహిళా పోలీసులను సూచించారు. ఈనెల 11న జరిగే జాతీయ లోక్ అదాలత్లో చిన్న చిన్న కేసుల రాజీ చేయడంలో సిబ్బంది,మహిళా పోలీసులు అనుసరించాల్సిన విధానం గురించి స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ అవగాహన కల్పించారు. మండలంలోని గ్రామాలలో నమోదైన కేసుల వివరాలను వెల్లడిస్తూ లోకదాల పరిధిలోకి వచ్చే కేసుల వివరాలను గ్రామాల వారీగా వివరిస్తూ,వాటన్నింటినీ నూరు శాతం లోకదాలత్కు వచ్చేలా ఇరువర్గాకు అవగాహన కల్పించాలని సిఐ సూచించారు. ఇంకా ఏవైనా మీ స్థాయికి మించిన సమస్యలు తలెత్తితే మా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. లోకదాలత్లో ఎక్కువ కేసులు రాజీ చేయడం వల్ల కేసులోని ఇరు వర్గాలకు మంచి జరగడమే కాక గ్రామాలలో శాంతి భద్రతలు నెలకొనడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్స్ బాలాజీ సింగ్, చంద్ర శేఖర్, రమణ, మద్దిలేటి, కానిస్టేబుల్స్ నాగరాజు, గురు బాబు, రాఘవేంద్ర,దస్తగిరి, శ్రీకాంత్, మహేష్,రమేష్,మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - నంద్యాల : అనారోగ్యంగా ఉన్న ఆటో కార్మికునికి ఆర్థిక సహాయం చేసినట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. నంద్యాల టు పాణ్యం తిరిగే ఆటో స్టాండ్ (సిపిఐ శాఖ)లో పనిచేస్తున్న శాఖా సహాయ కార్యదర్శి మాభాష కొన్ని రోజులుగా అనారోగ్యంగా రెండు కాళ్లు ఇన్ఫెక్షన్ కావడం వలన ఆటో నడపలేని పరిస్థితిలో ఉన్న మా భాషకు నంద్యాల నుండి పాణ్యం తిరిగే ఆటో కార్మికుల సహకారంతో మాభాష స్వగ్రామమైన బలపనూరుకు పోయి సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు చేతుల మీదుగా 5600 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ మనిషిని మనిషి దోసుకునే రోజులలో స్వార్థ పూరిత సమాజంలో తోటి ఆటో కార్మికుడు కష్టాలలో ఉంటే కార్మికులందరూ కలిసి సహాయం చేయడం మంచి పద్ధతి అన్నారు. పట్టణములోని మిగతా ఆటో కార్మికులు ఈ విధంగా ఉంటే ఆటో కార్మికులకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నుండి పాణ్యం తిరిగే ఆటో స్టాండ్ కార్మికులు పీఎం రమేష్, కొళాయి, హుస్సేనీ వలి, మద్దిలేటి, కోటి, ప్రవీణ్ దుర్గ, సురేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - నంద్యాల : జనవరి నెల దాటి వారం రోజులైనా ఇప్పటి వరకు జీతాలు చెల్లించకపోవడం శోచనీయమని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబెగ్, మౌలాలి తెలిపారు. వేతనాలు సకాలంలో అందక, నెలవారి ఈఎంఐలు కట్టలేక చాలా అవస్థలు పడుతున్నారని, అంతేగాక ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ లోన్లు జీవిత భీమా తుది చెల్లింపులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులు కూడా ప్రజల్లో ఒక భాగమే అని వారి సంక్షేమం కూడా ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, ఎస్టి సీనియర్ నాయకులు సుంకన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఎస్టీయు నాయకులు నాగేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర శ్రీశైలం: ప్రముఖశైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారికి లక్ష కుంకుమార్చన ఊయల సేవ శ్రీశైల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు ఎంతో ఘనంగా నిర్వహించారు పౌర్ణమి నీ పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబా దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన మరియు స్వామి అమ్మవార్లకు ఊయల సేవ శ్రీశైల గిరి ప్రదక్షణ కార్యక్రమాలను సంప్రదాయపద్ధంగా నిర్వహించారు శ్రీ శైలగిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ప్రచార రథాన్ని కూడా గిరి ప్రదక్షణ గావించడం ఇదే మొదటిసారి విశేష కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు శివ స్వాములు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పుతో బాధ్యత పెరిగింది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహెూబిల క్షేత్రం అభివృద్ధిలో అహెూబిల మఠం ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా అందరినీ కలుపకొని ముందుకు వెళ్లాలని మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రతాప్ థియేటర్ వద్ద ఉత్సవ పల్లకికి గంగుల ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిని మోసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎన్నో మఠాలు ఉన్నప్పటికీ 600 సంవత్సరాల కలిగిన అహెూబిల మఠ%శీ%లోనే సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు. మిగతా మఠాలు ప్రచారాలకు ప్రాధాన్యత ఇస్తాయని అహెూబిలంఅలాంటిది కాదనీ, సాంప్రదాయాలకే ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. అహెూబిల క్షేత్ర అభివృద్ధి విషయంలో మా తండ్రి గంగుల తిమ్మారెడ్డి ఎంతో శ్రమించారని ఆయన నుంచి నేను బాధ్యత తీసుకొని అహెూబిల క్షేత్రానికి అభివృద్ధి పరంగా మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. .. అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమన్నారు.. అభివృద్ధి విషయంలో మఠం వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పుతో మఠం వారికి మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలను అభిప్రాయాలను అహెూబిల మఠం వారు పరిగణలోనికి తీసుకొని ప్రజలను కలుపుకొని అభివృద్ధి విషయంలో ముందుకు సాగలన్నారు. కట్టుబాట్లతో కట్టడి చేయడం వలన అంటరానితనం పెరిగే అవకాశం ఉందని వారికి సూచించారు. మఠం జియ్యార్ విశేష జ్ఞానం కలవారని గంగుల కితాబు ఇచ్చారు. అభివృద్ధి విషయంలో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేసే విషయంలో మఠం వారు మా సలహాలు పాటించాలన్నారు.

హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహయాదవ్ అధ్యక్షతన ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గల హత్ సే హత్ జొడో యాత్ర సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ, నంద్యాల జిల్లా హత్ సే హత్ జోడో యాత్ర కో ఆర్డినేటర్స్ బండి జక్కరయ్య, యస్ ఏ సత్తార్ హాజరై హత్ సే హత్ జోడో యాత్ర గురించి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఈ 60 రోజులు ప్రజలలో తిరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిసిసి మెంబర్ గంధం మల్లేశ్వర రెడ్డి, పిసిసి మెంబర్ యస్ఎండి ఫరూక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిసిసి మెంబర్ చింతల మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిసిసి మెంబర్ చాకలి పుల్లయ్య, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు హుస్సేన్ బాషా, రాష్ట్ర యస్సీ సెల్ కార్యదర్శి కరాటే బాలకృష్ణ, జిల్లా బీసీ సెల్ చైర్మన్ సంపంగి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రహ్మాన్, సేవాదళ్ రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి, మస్తాన్, మద్దిలేటి, రఫీ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షంషుల్ హక్, జిల్లా కార్యదర్శి శ్రీరామ్ పబ్బటి, ఆళ్లగడ్డ నియోజకవర్గాల మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య ,

పసుపులేటి లక్ష్మీ నరసింహుడు, శ్రీనివాసులు, పాపజి, మిగతా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకై పల్లెబాట

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో ప్రజల సమస్యలను తెలుసుకొనెందుకే పల్లెబాట కార్యక్రమం చేపట్టినట్లు ఆళ్ళగడ్డ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ భూమా కిషోర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో పల్లెబాట కార్యక్రమం కు విచ్చేసిన ఆయనకు అభిమానులు,నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో వివిధ కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు హరిచంద్రారెడ్డి,నాగేశ్వర రెడ్డి, చిన్నవంగలి మధుసుధన్రెడ్డి,శివ భాస్కర్రెడ్డి, రామ్నాథ్రెడ్డి,ఓబయ్య,కాటసాని వెంకటేశ్వర రెడ్డి,శంకర్రెడ్డి,లక్ష్మినారాయణ, విక్రం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ కి చెందిన నాయకుల మాట వినకుంటే పింఛన్లు తీసేస్తారా.....

విశాలాంధ్ర - డోన్ : అధికార పార్టీకి చెందిన నాయకుల మాట వినకుంటే పింఛన్లు తీసేస్తారా అని సీపీఐ నాయకులు మండిపడ్డారు. శనివారం రాత్రి డోన్ మండల పరిధిలోని మల్యాల గ్రామంలో సీపీఐ శాఖ సమా వేశానికి శాఖ కార్యదర్శి జి ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండల, పట్టణ కార్యదర్శులు ఎస్ పులి శేఖర్, బి నారాయణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి సంబంధించిన నాయకుల మాటలు వాళ్ళు చెప్పింది వినకుంటే అన్ని విధాల అర్హులైనటువంటి వారి పింఛన్లు తీసేయడం ఏమిటని వారు మండిపడ్డారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వారు చెప్పిందే వేదం చేసిందే శాసనం అంటూ గ్రామంలో అధికార పార్టీకి సంబంధించిన నాయకుల పెత్తనం రోజు రోజుకి పెరిగిపోతుందని వారన్నారు. అదేవిధంగా వారికి ఎవరైనా ఎదురు మాట్లాడితే అన్నదమ్ముల మధ్య పొలాల దగ్గర ఒకరి పొలం మరొకరికి, ఆన్లైన్ ఎక్కించి అమాయక ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారన్నారు. అదేవిధంగా ఈ నెల ఆరవ తేదీన

నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రామకృష్ణ, పాపారాయుడు,సుంకన్న, మనోహర్, కుమార్,రంగనాయకులు, రాజశేఖర్,సాయి, హరి, శివ పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : పేదల సొంతింటి కలను నెరవేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, ఎమ్మార్వో శ్రీనివాసులు ఇళ్ల స్థలాలను పరిశీలించడం జరిగింది. నంద్యాల మున్సిపాలిటీ పరిది ,లోని 2900 మంది లబ్ధిదారులకు త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధమని, ఎన్ని అడ్డంకులు వచ్చినా నంద్యాల నియోజకవర్గ పేద ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి తీరుతామని అన్నారు. ప్రజలకు పనికొచ్చే పనుల పైన దృష్టి పెట్టాలి గాని, ఇలా పనికి రాని ఆరోపణలు చేయడం ఎవరికి పనికిరాని పని, నాపైన చేసిన ప్రతి ఆరోపణలకు కచ్చితంగా సమాధానం చెప్పే తీరుతామని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ప్రజా ప్రతినిధిగా తనకున్న బాధ్యతలు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని, త్వరలోనే మీడియాకు ముందస్తు సమాచారం ఇచ్చే సమాధానం ఇస్తామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి తెలిపారు.

ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.5 లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు అందించే ఆర్థిక సహాయాన్ని పెంచాలని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. శివ బాలకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలింగ్ గిరి రాముడు డిమాండ్ చేశారు . ప్రస్తుతము ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం లబ్ధిదారులకు ఏమాత్రం సరిపోవడం లేదని వారు అన్నారు. నిర్మాణ వ్యయం భారీగా పెరిగినందున ప్రభుత్వం ఇచ్చే 1,80,000 సహాయంఎందుకు సరిపోదు అన్నారు . జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల లో భాగంగా రాష్ట్రంలోని

నిరుపేదలందరికీ సొంత ఇల్లు అనే పేరుతో చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని ఇస్తున్న 1,80,000 ఐదు లక్షల రూపాయలకు పెంచాలని వీరు డిమాండ్ చేశారు . అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సొంత ఇంటి కలను కలగానే మిగిల్చారని అన్నారు . నిలబెట్టుకోకపోతే ,వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు . జగనన్న కాలనీలో నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు ఇసుక సిమెంటు ఉచితంగా అందజేయాలని అన్నారు. సోమవారం ఆరో తారీకు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరుగు ధర్నాకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వైభవంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర డోన్ రూరల్ : రామచంద్ర స్వామి కల్యాణోత్సవం మాణిక్య ప్రభు సేవాసమితి గౌరవ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్రికే హరికిషన్ ఆధ్వర్యంలో కొండపైన వెలసిన వీరాంజ నేయస్వామి దేవస్థానంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మొదట గణపతి హెూమము, రామచంద్ర హెూమం, సీత లక్ష్మణ హెూమాలు మరియు హనుమద్ సద్గురు మాణిక్య ప్రభు హెూమాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - చాగలమర్రి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సౌజన్యంతో మండలం లోని శెట్టివీడు గ్రామం ఎస్సీ కాలనీలో రూ 10 లక్షలతో నిర్మించిన ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీవాణి ట్రస్టు ద్వారా సమరత సేవా ఫౌండేషన్ పర్యవేక్షణ ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు.అభినవ శంకరానంద ఆధ్వర్యంలో ధ్వజ స్థంబ,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సమరత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ సల్లా నాగరాజు మాట్లాడుతూ టిటిడి ఆర్థిక సౌజన్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆలయ నిర్మాణాలు చేబడుతున్నామన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిదేవి, జిల్లా బాలవికాస్ కేంద్ర కన్వీనర్ తిమ్మారెడ్డి,చంద్రశేఖరయ్య,నంద్యాల డివిజన్ ధర్మ ప్రచారక్ శ్రీనివాసులు, గుత్తినర్సింహులు, రామనారాయణరెడ్డి, భవానమ్మ,మల్లికార్జున,పెద్దనరసింహారెడ్డి,పుల్లయ్య,నరసింహారెడ్డి,ఓబులేసు,సుబ్బయ్య, రమణయ్య,చిన్నయ్య,ఆంజనేయులు,నరసయ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలు పంచుదామా

విశాలాంధ్ర - బనగానపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆర్టిఎస్ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి . ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి తదనంతరం పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదనంతరం యూనిట్ ఇంచార్జ్ లకు క్లస్టర్ ఇన్చార్జిలకు సెక్షన్ ఇన్చార్జిలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూమి రెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి, బిసి రామనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ ఎస్సార్ బీసీ లోతట్టు ప్రాంతం కాకుండా నివాసానికి అనువైన ప్రదేశంలో పేదలకు ఇలపట్టాలు పంపిణీ చేయాలన్నారు. లేదంటే తను సొంతంగా 20 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 20 కోట్ల రూపాయలు వెచించి మంచి ప్రైవేటు పొలాలు కొనుగోలు చేసి పేదలకు ఇండ్ల పట్టాలు పంచడానికి సిద్ధమని సవాల్ విసిరారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 22 కోట్లతో దద్దనాల చెరువుకు నీరు అందించిన ఘనత దక్కిందన్నారు. సొంత నిధులు అభివృద్ధి పనులు చేసిన ఘనత బిసి కుటుంబానికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలో సొంత నిధులతో మూడు వాటర్ ప్లాంట్ల కట్టడమే కాకుండా ఇప్పటివరకు 96 లక్షల రూపాయలు కరెంట్ బిల్లులు కట్టిన రసీదులు సభలో చూపించడం జరిగింది .నియోజవర్గ వ్యాప్తంగా కాకుండా మద్దిలేటి స్వామి గొర గుట్ట వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ తన సోదరుడు రాజారెడ్డి సొంత నిధులు తో నిర్వహిస్తున్నాడని జిల్లాలోని అందులకు సొంతంగా పింఛన్ల పంపిణీ, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద పేషెంట్లకు ఉచితంగా నాణ్యమైన భోజనం తన తండ్రి చనిపోయిన రోజున పేదలకు

బట్టలు బిసి రాజారెడ్డి అందించడం జరిగిందన్నారు. అలాగే తను కరోనా సమయంలో 55 లక్షల రూపాయలు నిత్యవసర సరుకులు,కోయిలకుంట్ల పాండురంగ దేవాలయానికి 12 లక్షలు, టంగుటూరు గ్రామానికి పురాతన భావి మరమ్మత్తులకు 3 లక్షల రూపాయలు, చిన్న రాజుపాలెం తండా గ్రామ అభివృద్ధికి 10 లక్షలు సొంత నిధులు ఇచ్చినట్టు అలాగే మసీదులు దేవాలయాల నిర్మాణాలకు తను వంతు సహాయం చేసినట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే రామిరెడ్డి ఏనాడైనా వంద రూపాయలు సొంత నిధులు ఇచ్చారని ప్రశ్నించారు. ఐదు మంది ముఖ్య నాయకులు ఢీ కొంటే కేవలం 13 వేల మెజారిటీతో ఓడిపోవడం జరిగిందని అలాగే వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సభా ముఖంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్తార్ జాహీద్ హుస్సేన్ , ఐవి పక్కిర రెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జునరెడ్డి, టంగుటూరి సీనయ్య, పివి కుమార్ రెడ్డి, సర్పంచులు తులసి రెడ్డి, బెడుదల మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బొబ్బల గోపాల్ రెడ్డి, బండి మాలిశ్వర్ రెడ్డి, బురనుద్దిన్, రఘునాథ్ రెడ్డి, ఖాసింబాబు, వెల్కం అల్తాఫ్, శంకేశ్వర్ రెడ్డి, మిరాపురం నారాయణరెడ్డి, అమరనాథ్ రెడ్డి రాయలసీమ సలాం, మూల రామేశ్వర్ రెడ్డి కార్యకర్తలు బీసీ జె ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భూమా కుటుంబాన్ని విమర్శించే స్థాయి శిల్పా కు లేదు

విశాలాంధ్ర - చాగలమర్రి : భూమా కుటుంబాన్ని విమర్శించే స్థాయి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి లేదని టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్ లు ఆరోపించారు.ఆదివారం స్థానిక పాత బస్టాండ్ లో టిడిపి నాయకులు సమావేశంను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైన వ్యక్తిగత ఆరోపణలు లేకుండా రాజకీయంగా మాట్లాడాలే తప్ప విమర్శించడం సరి కాదన్నారు.నంద్యాల అభివృద్ధికి వన్నె తెచ్చిన భూమా కుటుంబాన్ని విమర్శించే స్థాయి శిల్పా కు లేదని వారు విమర్శించారు.అన్ని వర్గాలకు అన్యాయం వైసీపీ అన్యాయం చేసిందన్నారు.రానున్న ఎన్నికలో వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.సమావేశంలో టిడిపి నాయకులు కొలిమి షరీఫ్,మౌలాలి,అజీం,అబ్దుల్లా,జులేభి షరీఫ్,రాముడు,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 06, ఫిబ్రవరి 2023

రాయలసీమకు అన్యాయం చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - కర్నూలు : కర్ణాటకలోని ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అన్నారు. కర్నూలులో సిఆర్ భవన్ సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2023.24బడ్జెట్‌లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ కర్ణాటకలోని ఎగువభద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి నిర్మాణానికి రూ.5300 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని ఎగువభద్ర ప్రాజెక్టు మొదటి, రెండు దశల్లో పూర్తి అయితే తుంగభద్ర నుండి వచ్చే నీరు దిగువకు రాకుండా ఆగిపోయి దీని వలన రాయలసీమకు, కర్నూలు జిల్లాకు కేటాయించిన నీళ్ళు రావన్నారు. ఎగువ కాలువ దిగువ కాలువ కేసీ కెనాల్ రాజోలి బండ మళ్లింపు పథకాలకు కేటాయించిన నికర జలాలు కూడా రావడం కష్టమవుతుందని,దీంతో రాయలసీమ నీళ్ల లేక బీడు భూములుగా మరే ప్రమాదం పొంచి ఉందన్నారు, కర్ణాటక కు నదిలో కేటాయించిన నీటి వాటా కంటే ఎక్కువ వాడుకుంటూ, జల చౌర్యానికి పాల్పడుతూ, ఎగువ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకోవడం వలన కర్ణాటక నుండి దిగువకు నీరు వచ్చే అవకాశం లేదు. శ్రీశైలం జలాశయానికి తుంగభద్ర జలాలు రావు, ఇంత అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయకపోవటం దారుణం, రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదం వ్యక్తం చేశారు బ్రిజేష్ కుమార్ ఇచ్చిన తీర్పులను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిల్ వేసిన వివాదాలు పరిష్కరించుకోకుండా ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర బడ్జెట్ అధిక నిధులు కేటాయిస్తున్నారంటే ఇది కేవలం ఎన్నికల ఎత్తుగడలో భాగం అన్నారు కేంద్ర ప్రభుత్వం నదీ జలాల సమస్యలు పరిష్కారం చేసే విధంగా ఉండాలి, కానీ ఇప్పటికే తుంగభద్ర నుండి హెచ్.ఎల్.సి. ఎల్,ఎల్.సి రావాల్సిన నీటి వాటా తుంగభద్ర ప్రాజెక్టులో పూడిక పేరుకుపోవడం వల్ల న్యాయపరంగా రావలసిన నీళ్ల రాకపోగా, పై భాగాన మోటర్ పెట్టి నీళ్లను కర్ణాటక ప్రాంతంలో జలచౌర్యానికి పాల్పడుతున్నారని, కారణంగా మనకు రావాల్సిన నీళ్ల రాకపోవడంతో,రైతులు ఇప్పటికే నష్టపోతున్నారని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య గొడవ పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈ గొడవ రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో లబ్ధి పొందడంలో భాగమే అన్నారు. ఇంత అన్యాయం జరుగు తుంటే సీ.ఎం. జగన్ రెడ్డి కానీ రాష్ట్ర ప్రభుత్వము కానీ నోరు మెదవకపోవడం చాలా బాధాక రమని, మనకు రావాల్సిన నీటి వాటాను రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తక్షణమే ముఖ్యమంత్రి స్పందించాలని, ప్రభుత్వం జోక్యం చేసుకొని రాయలసీమకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్,మునెప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, కర్నూలు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనకు కోసిగి ఆదర్శ పాఠశాల ప్రాజెక్టు ఎంపిక

విశాలాంధ్ర-కోసిగి : జిల్లా కేంద్రంలో జరిగినటువంటి సైన్సు ప్రాజెక్టు ప్రదర్శనలో భాగంగా కోసిగి మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు చేసిన పర్యావరణంలో ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశంపై ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టు జిల్లాల్లో మొదటి స్థానంలో ఎంపికైంది.అదేవిధంగా రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సమీరా రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ రంగస్వామి లు విలేకరులకు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పర్యావరణం లో ప్లాస్టిక్ చేస్తున్న నష్టాలను ,హాని అందరికీ తెలిసిన విషయమేనని , వీటివల్ల పర్యావరణ సమస్యలు ఉత్పనం అవుతున్నప్పటికీ నేటి సమాజం మాత్రం ప్లాస్టిక్ వాడటం తగ్గించడం లేదు. రోజు రోజుకు వీటి వినియోగం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో విధాల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అవగాహన చేస్తున్నప్పటికీ మార్పు రావడం లేదన్నారు. విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఉదయ్ హర్షిన్ , 10వ తరగతి చదువుతున్న రఘు అనే విద్యార్థులు మొక్కజొన్న పిండి గ్లిజరిన్ తో తయారుచేసిన బయో ప్లాస్టిక్ ప్రాజెక్టు తయారు చేసి భవిష్యత్తు తరాలకు పర్యావరణ రహిత ప్లాస్టిక్ గా రూపొందించారన్నారు. ఈ ప్రాజెక్టు మండల జిల్లా స్థాయిలోనే మొదటి స్థానం సంపాదించి , రాష్ట్రస్థాయికి ఎంపిక అయిందన్నారు.ఈ ప్రాజెక్టుకు సహకరించిన సైన్స్ ఉపాధ్యాయురాలు ఉషకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు .రాష్ట్ర స్థాయికి ఎంపికావడం పట్ల పాఠశాల కు మరియు విద్యార్థులకు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

మంత్రి సహకారంతో గ్రామాభివృద్ధి

విశాలాంధ్ర - హొళగుందా : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరుల సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టామని వైకాపా నాయకులు సోమప్ప అన్నారు. నేరణికి గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం మంత్రి జయరాం రెండు మంచినీటి బోర్లు మంజూరు చేశారని అన్నారు. బీరప్ప గుడి కొత్త కాలనీలో మంచినీటి బోర్లు వేయించామని దీని ద్వారా ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుందని మంచినీటి బోరు ద్వారా ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మంచినీటిబోరు మంజూరు చేసిన మంత్రిజయరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా నాయకుడు ఈర నాగప్ప ప్రజలు పాల్గొన్నారు.

సమాజ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : డివిజన్ స్థాయి జంగమ సమాజ సేవా సంఘం నూతన కమిటీని ఆదివారం వీరసేవ కల్యాణ మండపంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా కేఎం మల్లికార్జున స్వామి, అధ్యక్ష,కార్యదర్శిలుగా ఎం గురునాథయ్య స్వామి,అల్కూరి మఠం మహర్షి విజయకుమార్ స్వామి,ఉపాధ్యక్షులుగా బసవరాజ్ స్వామి, శివకుమార్ స్వామిలతో పాటు మరికొందరిని కమిటీలో చేర్చుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి అల్కూరిమఠం విజయకుమార్ స్వామి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కమిటీలో ప్రధానమైన కార్యదర్శిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జంగమ కులస్తుల బాగోగుల కోసం హక్కుల,సాధన కోసం తమవంతుగా నిత్యం కృషి చేస్తూనే ఉంటానని,ప్రతిఒక్కరి సహకారం కూడా అందివాలన్నారు.జంగమ సంఘం పెద్దలు, విద్యావంతులు, మేధావుల సూచనలు, సలహాలు మేరకు నడుచుకుంటూ న్యాయమైన హక్కుల కోసం పోరాటాలు చేస్తానని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా చౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవి 26వ జ్యోతి మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున 4 గంటలకు మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి జ్యోతిని మంగళ వాయిద్యాలతో, భజనలతో, విద్యుత్ దీపాలంకరణతో, బాణా సంచాలతో వైభవోపితంగా గ్రామ పురవీదుల గుండా ఊరేగించారు. అనంతరం చౌడేశ్వరిదేవి జ్యోతి ఆలయంకు చేరింది. అమ్మవారికి మహా మంగళ హారతి, మేలుకొలుపు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉలిగమ్మ దర్శనానికి తరలి వెళ్ళిన భక్తులు

విశాలాంధ్ర - హొళగుందా : హొళగుందా నుండి ఆదివారం భక్తులు ఉలిగమ్మ దేవి దర్శనం కోసం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు భక్తులు ఇరుముడి కట్టుకొని వాహనాల్లో బయలుదేరారు దేవి దర్శనం పొంది ప్రత్యేక పూజలు చేశామని భక్తులు తెలిపారు ఉలిగెమ్మ దేవి దర్శనం కోసం మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర - హొళగుందా : నేరణికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది పూజారులు కొంపయ్య స్వామి మహేష్ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులతో ఆలయం నిండిపోయింది దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ఏర్పాట్లు నిర్వహించారు రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి దూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు భక్తులు స్వామివారికి జలాభిషేకం పసుపు బండారార్చన తో పూజించారు పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు మాఘ పున్నమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

దీక్ష స్వాములకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : శివదీక్ష చేపట్టిన శివ స్వాములు పట్టణ ప్రధాన రహదారుల్లో శివలింగాన్ని ఊరేగిస్తూ చేపట్టిన కార్యక్రమంలో శివపార్వతుల భక్తులు బసవరాజ్ స్వామి,వెంకట రాముడు,బద్రి స్వామి, శేశిరెడ్డి, రత్తయ్య లు పండ్లు,వాటర్ ప్యాకెట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే పండ్లు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలియజేశారు.శివ దీక్ష ఎంతో పవిత్రమైనదని,మహిమలు గల కోరికలు తీర్చే ఇష్టదైవఱులు శివపార్వతులన్నారు. నమ్మకముతో శివదీక్ష చేపడితే కోరికలు తప్పకుండా తీరుతాయని నమ్మకమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వంగా ఉందన్నారు.

రాయలసీమకు అన్యాయం చేస్తే సహించం

విశాలాంధ్ర - పత్తికొండ : రాయలసీమకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య గొడవ పెడుతున్న బిజెపి ప్రభుత్వం కర్ణాటక లోని అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 2023 -24 బడ్జెట్ లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ కర్ణాటకలోని భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి 5,300కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని,భద్ర ప్రాజెక్ట్ మొదటి రెండు దశల లో పూర్తయితే తుంగభద్ర నుండి వచ్చే నీరు దిగువకు రాకుండా ఆగిపోయి,రాయలసీమకు రావలసిన కేటాయించిన నీళ్ళు రావన్నారు. కర్ణాటక రాష్ట్రం తమకు ఉండే నీటి వాటా కంటే ఎక్కువ వాడుకుంటూ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే ప్రయత్నం చేస్తుందని, దీనివలన దిగువ రాష్ట్రానికి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని అవేదం వ్యక్తం చేశారు. బ్రిజేష్ కుమార్ ఇచ్చిన తీర్పులను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో బిల్లు వేసిన వివాదాల ను పరిష్కరించుకోకుండా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడం కేవలం ఎన్నికల ఎత్తుగడలో భాగం అని విమర్శించారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంజోక్యం చేసుకొని రాయలసీమకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, మండల సహాయ కార్యదర్శి రంగన్న,పాల్గొన్నారు.

ఘనంగా సద్గురు మహాస్వామి రథోత్సవం

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక రైల్వే గేటు సమీపంలో ఉరుకుంద రోడ్డులో వెలసిన సద్గురు ఆరుడజ్యోతి శాంతాశ్రమంలో గత మూడు రోజులుగా సద్గురు సిద్ధారూఢ సప్తమ వార్షికోత్సవ జాతర, జ్ఞాన దాసోహ కార్యక్రమాలను నిజానంద మహాస్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఆదివారం ఉపన్యాసములు అనంతరం వచ్చిన భక్తులు హుబ్బిలి పీఠాధిపతి పరమ పూజ్య సద్గురు అభినవ సిద్ధారూఢ మహాస్వాముల వారి అశీసుల కోసం భక్తులు క్యూ కట్టారు.సద్గురు ఆరుడజ్యోతి శాంతాశ్రమం కమిటీ పెద్దలు అద్వర్యంలో సాయంత్రం ఆశ్రమం నుంచి సద్గురు సిద్ధారూఢ మహాస్వాముల రథోత్సవాన్ని డప్పు వాయిద్యలతో, మేళ తాళాలు నడుమ లాగారు.అంతకు ముందు సిద్ధారూఢ మహాస్వాముల వారి పల్లకోత్సవాన్ని కోసిగి పట్టణ పుర వీదులగుండా ఊరేగించారు. పల్లకోత్సవం ఊరేగింపులో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సద్గురు ఆరుడజ్యోతి శాంతాశ్రమంలో సిద్ధార్ధుడు స్వామి జాతరకు వచ్చిన వేలాది మంది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెతకుండా ప్రతి సంవత్సరం ఉచితంగా భోజన వసతిని ఏర్పాటు చేస్తుండడం పట్ల భక్తులు కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. వీరరాజు దొర, జేరుబండి నరసింహులు, వెంకట రెడ్డి, ముకుంద కిష్టప్ప, లక్ష్మి నారాయణ, కిందిగేరి తిమ్మప్ప, ఈరెడ్డి, తిరుమల, నరసరెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం ఆదివారం అశేష జనవాహిని మధ్య కమణీయం గా సాగింది. ఈ రథోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు లకు ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత రెడ్డి, దేవదాయ శాఖ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశేష జన సందోహం మధ్య మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు రథోత్సవాన్ని ముందుకు లాగారు. స్వామివారి రథోత్సవం తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తాదులు హాజరై పూజలు నిర్వహించి తమ ముడుపులను చెల్లించుకున్నారు. పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి,స్థానికఎస్సై భూపాలుడు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎండోమెంట్ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. మండల జడ్పీటీసీ కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపీపీ లక్ష్మీ దేవి భర్త ఉమాంబా, వైసిపి నాయకులు మద్దిలేటి నాయుడు,ప్రేమనాథ్ రెడ్డి, దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి,మదన్ మోహన్ రెడ్డి, చిన్నయ్య శెట్టి, కరివేముల వీరేష్, ఎల్కే శ్రీనివాసులు,రాజన్న, తిరుమలేష్ నాయుడు, నారాయణ, రాజు పాల్గొన్నారు.

ఐక్యతతో క్రీడాభివృద్ధికి కృషి చూదాం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : కర్నూలు జిల్లాలోని క్రీడా సంఘాలు అన్ని కలిసి కట్టుగా ఐక్యతతో క్రీడాభివృద్ధికి పాటు పడాలని ఎమ్మెల్సీ, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ కేఈ ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం, ఎన్నికలను నిర్వహించారు స్థానిక జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న కే.ఈ ప్లాజాలో సమావేశం జరిగింది, కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే. యి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిభ గల యువ క్రీడాకారుల రాణింపు తో పాటు వారి సంక్షేమనికి క్రీడా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ ఒలింపిక్ సంఘం అనుబంధంగా ఉన్న రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గత ఎడాదిగా అడ్ హాక్ కమిటీ ని వేసిన రాష్ట్ర ఒలింపిక్ సంఘం, జిల్లాలో ఫిబ్రవరి 5న ఎన్నికలకు ఆదేశాలు జారీచేసింది, ఈ ఎన్నికల కు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షకులుగా శిక్షకుడు కాశీ రావు ను, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘం నుండి కడప జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు సమరనాద్ రెడ్డి, పర్యవేక్షకులుగా హాజరయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అడ్వకేట్ ఎస్.ఏ సుభాని వ్యవహరించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి , రాష్ట్ర ఒలింపిక్ సంఘం అనుమతించిన 24 క్రీడా సంఘాలకు ఎన్నిక జరిగింది ఈ ఎన్నిక లలో అధ్యక్షులు గా కె యి జగదీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా జి.శ్రీనివాసులు,కోశాధికారిగా శ్రీధర్ లను ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఎస్వి గంగాధర్ గౌడ్,శోభన్ బాబు,రాజశేఖర్, ఎస్ అహ్మద్ షరీఫ్,సంయుక్త కార్యదర్శిలుగా యం.అవినాష్, టి .శ్రీనివాసులు,వేణు గోపాల్, నరసింహులు, కార్యవర్గ సభ్యులుగా డా.రుద్రరెడ్డి,టి. ఆదినారాయణ, టి.సురేంద్రలు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో పి. విజయ కుమార్,పి సునీల్ కుమార్, సుధాకర్ బాబుతో పాటు పలువురు క్రీడా సంఘాల నాయకులు ,ప్రతినిధులు హాజరై తమ మద్దతు తెలిపి క్రీడా ఎన్నికలకు సహకరించారు.

శానిటేషన్ కార్యలయం ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్26వ వార్డులోని 67వ సచివాలయం కృష్ణానగర్, తారకరామ నగర్లో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నగర,మేయర్ బి.వి.రామయ్య కాలనీ లోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో సిఎం జగన్ చేస్తున్న జనరంజక పాలన, అవినీతిరహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డులోని సవారమ్మ గుడి దగ్గర రూ.20లక్షలతో డ్రైనేజీల నిర్మానానికి శంకుస్థాపన దాదాపు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించిన శానిటేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,నగర మేయర్ బీవై.రామయ్య డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక చేతుల మీదుగా నిర్వహించారు. స్థానిక వార్డ్ కార్పొరేటర్ దండులక్ష్మీకాంత్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు... మిద్దె చిట్టెమ్మ,గాజుల శ్వేతారెడ్డి,పల్లె శారద,నాగ లక్ష్మిరెడ్డి, విక్రమ సింహా రెడ్డి,వైజా.బాల చంద్ర రెడ్డి,కల్లూరు జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి,కర్నూలు జిల్లా డిఏఏబి.చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి,కర్నూలు కెడిసిసి.బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి,ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మిడుతురు శ్రీనివాసులు యాదవ్,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు, వైఎస్సార్ సీపీ నాయకులు...భాస్కర్ రెడ్డి,సత్యం రెడ్డి, రంగారెడ్డి, పెసరవాయి రాజారెడ్డి,భీమ శంకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఇలియాస్ అహమ్మద్, శివారెడ్డి, తిరుపాల్, హుస్సేన్ సాహెబ్,గోపీ నాథ్,రమేష్ రెడ్డి,26వ వార్డులోని నాయకులు... ఖాజా,రఫీ,భాస్కర్ రెడ్డి,మల్లి, అయ్యస్వామి,దాసు, నాగ రాజు,అశోక్ రెడ్డి,మహానంద రెడ్డి, నాగభూషణం,సుధాకర్,వేణు,ఇంకానియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

వాల్మీకుల అణచివేతపై ఉద్యమించాలి

విశాలాంధ్ర - ఆదోనిరూరల్ : ఎన్నో ఏళ్ల నుంచి వాల్మీకులు అణిచివేతకు గురవుతున్నరని, వాల్మీకుల హక్కుగా ఎస్టీ రిజర్వేషన్ సాధించుకునేంతవరకు ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పార్థసారథి వాల్మీకి అన్నారు. ఆదివారం పట్టణంలోని సాయి భారతి పాఠశాలలో పార్థసారథి వాల్మీకి అధ్యక్షతన రాజకీయ పార్టీలకతీతంగా వాల్మీకులు అకిలపక్ష భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధనాపురం తిక్కన్న,నీలకంతప్ప,ఉలిగప్ప,ముత్తిరెడ్డి రామిరెడ్డి, వల్లెపాడు రామిరెడ్డి, న్యాయవాదులు వీరేష్,రామాంజనే యులు, ఈరన్న నాయుడు,వెంకన్న,మహాదేవ,కల్లుబావి రాజు,సాయి భారతి కరాస్పాండెంట్ దుర్గేష్ పలువురు మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ముందు వాల్మీకులను ఎస్టిలో చేరుస్తామని ప్రలోభ పెట్టి అధికారం చేజిక్కించుకున్న తర్వాత మూడు సంవత్సరాలు ఎస్టీ ప్రస్తావన చేయకుండా,మరో మారు ఎన్నికలకు కొత్త పుంతలు తొక్కడం రాజకీయ నాయకులకు వెన్నుతో పెట్టిన విద్యగా వాల్మీకులు గమనిస్తున్నారని విజ్ఞప్తి చేశారు. సాగు నీరు లేక ఉపాధి దొరక్క పట్టణాలకు నగరాలకు సుదూర ప్రాంతాలకు వలసలు వెలుతు పిల్లల భవిష్యత్తును సర్వనాశనం చేసుకునేది వాల్మీకులు ఒక్కరేనని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈనెల 14న ఎమ్మిగనూరులో అజంతా కళ్యాణమండపంలో వాల్మీకులు ఎస్టీ రిజర్వేషన్ సాధన కార్యచరనపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతి పంచాయతీ నుంచి ఇద్దరు చొప్పున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ భేటీలో రంగముని నాయుడు, ఉషా రాజు,శివరాములు వాల్మీకి కుల బాంధవులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - పత్తికొండ : కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, కర్నూల్ పార్లమెంట్ డిసిసి జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు లు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు లక్షల రూపాయల రుణమాఫీ, పేద ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. ఏపీలో మద్యం మాఫియా, భూమాఫియా, ఇసుక మాఫియా రోజురోజుకి పెట్రేగిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారని, రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రి గా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గుప్త, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బతు కన్న, కర్నూల్ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్, నాయకులు మెహబూబ్ భాష, రవి, ఉపేంద్ర, హుస్సేన్, నాగార్జున, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణం లోని తేరు బజారులో వెలసిన చౌడేశ్వరీదేవి తిరుణాల మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి గ్రామ పంచాయితీ కార్యాలయం తరుపున పాలకవర్గం పట్టువస్త్రాలను(చీరా సారే) సమర్పించారు. ఆదివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం నుంచి సర్పంచ్ భాగ్యరత్నల ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్ళి చౌడేశ్వరీదేవికి చీరసారె సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి,తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి,టిడిపి మండల అధ్యక్షురాలు కోట్ల కవితమ్మలు హాజరయ్యారు.ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయం నుంచి గ్రామ పంచాయితీ పాలకవర్గం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని పురవీధుల గుండా డప్పుచప్పుళ్ళు,మేళతాళాలతో ఊరేగింపగా చౌడేశ్వరీదేవి ఆలయానికి చేరు కున్నారు. అక్కడ ఆలయ కమిటీ అటగార దేవాంగ దైవాచార సంఘం సభ్యులు కావ శేఖర్,కావ నాగరాజు,శంకరయ్య,రాఘవేంద్ర,విరూపాక్షప్ప,కావ గజేంద్ర,కావ మల్లిఖార్జున,కావ నాగప్ప,కావ నితిన్ తదితరుల తోపాటు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అమ్మవారికి టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ భాగ్యరత్నలు వార్డు సభ్యులతో కలిసి చీరసారె సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు కావశేఖర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు కోట్ల రాఘవేంద్ర రెడ్డిని దుశ్శాలువా, పూలమాలలు వేసి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.కాగా ప్రతియేటా అమ్మవారికి గ్రామ పంచాయితీ తరుపున చీరసారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. కోడుమూరు మాజీ సర్పంచులు సిబి లత,కెయి లావణ్య,కెఈ రాంబాబు,సీనియర్ టిడిపి నాయకులు కె హేమాద్రిరెడ్డి, కె ప్రమీలమ్మ,కె మధుసూదనరెడ్డి, కోట్ల కౌశిక్ రెడ్డి,ఆంద్రయ్య,గోరంట్లతిరుమలనాయుడు, రవిగౌడ్,జీతూరిరవి,లింగంచిన్నలక్ష్మయ్య,వేణుగోపాల్ రెడ్డి,ఇంతియాజ్, పూల శేఖర్,సిపిఐ రాజు,ఆటో మధు, తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూల్ నియోజకవర్గం టిడిపి చార్జి టీజీ భరత్ ఆదేశాల మేరకు ఆదివారం 8వ వార్డ్ కార్పొరేటర్ కురువ పరమేష్ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పరమేష్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రజలు పడుతున్న కష్టాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మద్దిలేట్టి,వెంకట్,కృష్ణ,యుగేందర్ లక్ష్మినారాయణ్, అంజి, శంకర్, కిట్టు, లచ్చి, ప్రసాద్,జ్యూస్ రమేష్, జాన్, నాగిరెడ్డీ తదితరులు పాల్గొన్నారు.